# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 133 | పేజీలు : 08 | గురువారం | 21-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# మండుతున్న ఎండలు..

## సీఎం రేవంత్ కీలక సూచనలు


2

- తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండలు
- అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్న సీఎం
- వడదెబ్బకు గురైన వారికి తక్షణ వైద్యం అందించేలా వైద్య సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండల తీవ్రత, వడగాడ్పులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సీఎం స్పందించారు. జిల్లాల్లో మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,



# భానుడి భగభగలు

## పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత

2

- తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక


## సైబర్ నేరగాళ్లకు

# సిమ్ కార్డులు..

66 మందిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు

- ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా వారిని అరెస్టు చేసిన పోలీసులు
- 13 రాష్ట్రాల్లో దాడుల నిర్వహించిన సైబర్ క్రైమ్ పోలీసులు
- 1,194 ఘోస్ట్ సిమ్ కార్డుల గుర్తింపు

2




## కులగణనపై సుప్రీంకోర్టు

# సంచలన తీర్పు



- జనగణనలో భాగంగా కులాల లెక్కింపు చేపట్టడానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- కులగణనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ధర్మాసనం
- పథకాల అమలుకు కులగణన ఉపయోగపడుతుందని వ్యాఖ్య

2

## భారత్- ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు

# సరికొత్త శిఖరాలకు


భారత్-ఇటలీ మధ్య పురాతన సాంస్కృతిక సంబంధాలు

ఇప్పుడు విన్-విన్ పద్ధతిలో ఇరుదేశాలు కొనసాగుతున్నాయన్న ప్రధాని మోదీ

హైదరాబాద్ పల్స్,డెస్క్

భారత్-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో జరిగిన విస్తృతస్థాయి చర్చల అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారత్-ఇటలీ సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025-29' గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ప్రణాళిక ఇరుదేశాల సంబంధాలను ఒక ఆచరణాత్మక, భవిష్యత్తు ఆధారిత చట్రాన్ని అందిస్తుందని ఆయన

2





# మరో సెక్షన్

2

- బండి భగీరథ్ పోక్సో కేసు..
- మరో సెక్షన్ ను జత చేసిన పోలీసులు
- కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన భగీరథ్
- ఫోన్ లోని డేటాను డిలీట్ చేసిన వైనం
- సాక్ష్యాలను ధ్వంసం చేసిన సెక్షన్ జత చేసిన పోలీసులు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కీలక సాక్ష్యాలను మాయం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన నిందితుడు, పరారీలో ఉన్న సమయంలో పథకం ప్రకారం తన అత్యాధునిక ఐఫోన్‌లోని డేటాను, కీలక వీడియోలను డిలీట్ చేయడమే కాకుండా, సోషల్ మీడియా

## ఏ తండ్రైనా కుమారుడిని

# పోలీసులకు అప్పగిస్తారా?

- కేసు విచారణలో పోలీసులకు సహకరించాలని చెప్పాను బండి సంజయ్
- బండి భగీరత్ కేసుపై మరోసారి స్పందించిన కేంద్రమంత్రి బండి సంజయ్
- తన కుమారుడిని తీసుకెళ్లి పోలీసులకు అప్పగించానని వెల్లడి
- కొత్త పార్టీ పెడతానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

2



## కేంద్ర ఆర్థిక మంత్రితో

# భట్టి చర్చ

విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వండి : నిర్మలమ్మకు భట్టి రిక్వెస్ట్



- రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రితో భట్టి చర్చ
- ఎస్ఏఎస్‌సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరణ

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

ఢిల్లీలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. ఆపై ఎస్?ఏఎస్?సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్రంలోని విద్య, వైద్యం, గ్రామీణ



# ఐటీ రంగం విస్తరణ

## సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్..

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

2

ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్--కరీంనగర్--వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**కంపెనీలకు ఇన్సెంటివ్స్..**

అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు

# పాకిస్థాన్, ఉగ్రవాదుల భాష

## రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

- మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- ఆయన వ్యాఖ్యలు ఉగ్రభాషను పోలి ఉందన్న బీజేపీ
- ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని ఆరోపణ

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ సంస్థ 'దేశద్రోహులు' అని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్



## సైబర్ నేరగాళ్లకు
# సిమ్ కార్డులు..

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు అందిస్తున్న 66 మందిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించారు. ఘోస్ట్ సిమ్ కార్డులతో దేశవ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరాలు చేసినట్లు గుర్తించారు. పద్దెనిమిది బృందాలతో ఏడురోజుల పాటు ఈ ఆపరేషన్‌ను కొనసాగించగా, 1,194 ఘోస్ట్ సిమ్ కార్డులను గుర్తించి, వాటిలో 544 కార్డులను స్వాధీనం చేసుకున్నారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. సైబర్ నేరగాళ్ళకు 20 మంది పీవోఎస్ ఏజెంట్లు సహకారం అందించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 10 మంది వోడాఫోన్ ఐడియా, ఏడుగురు ఎయిర్‌టెల్, ముగ్గురు జియో పీవోఎస్ ఏజెంట్లను అరెస్టు చేశారు. సిమ్ కోసం వచ్చిన వారికి తెలియకుండా మరో సిమ్ యాక్టివేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# మండుతున్న ఎండలు..

మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్లకు తగిన దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ ఎండల తీవ్రతను తట్టుకునేందుకు వీలుగా ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రుల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను భారీగా అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. వేసవి దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బకు గురైన బాధితులకు ఆసుపత్రుల్లో తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశిస్తూనే, పట్టణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు చేయకుండా సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కులగణనపై సుప్రీంకోర్టు
# సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి

దేశంలో కులగణన ప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. జనగణనలో భాగంగా కులాల లెక్కింపును చేపట్టడానికి న్యాయస్థానం లైన్ క్లియర్ చేసింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వాటిని పూర్తిగా కొట్టివేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కులగణన అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇటువంటి పరిపాలనాపరమైన వ్యవహారాలలో న్యాయస్థానాల జోక్యం ఎంతమాత్రం ఉండబోదని స్పష్టం చేసింది. సమాజంలో వెనుకబడిన జనాభా వివరాలు, వారి సామాజిక స్థితిగతులు కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా, వాటి సమర్థవంతమైన అమలుకైనా కులగణన అనేది ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది నేటి పరిస్థితుల్లో తప్పనిసరి అని న్యాయమూర్తి పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు ఎంతమంది వెనుకబడిన కులాల వారున్నారో తెలుసుకోవాలని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ కీలక తీర్పుతో దేశవ్యాప్తంగా కులగణన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వాలకు ఉన్న చట్టపరమైన అడ్డంకులన్నీ తొలగిపోయినట్లయింది.

# భారత్- ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు సరికొత్త శిఖరాలకు

మొదటి పేజీ తరువాయి



పేర్కొన్నారు. ఇక రక్షణ, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం గురించి కూడా ఆయన మాట్లాడారు. భారత్-ఇటలీ పారిశ్రామిక రోడ్‌మ్యాప్, ఇరుదేశాలు ఉమ్మడిగా సైనిక పరికారాల అభివృద్ధి, ఉత్పత్తి చేయడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు.భారత్-ఇటలీల మధ్య గల పురాతన నాగరికతల సంబంధాలను ప్రస్తావించిన మోదీ, రోమ్-కాశీ నాగరికతల విశిష్టతను చెప్పారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య విన్-విన్ పద్ధతిలో పరస్పర సహకారం కొనసాగుతోందని, ఇది ఇరుదేశాల సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రస్తుతం భారత్-ఇటలీలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయని, ఉగ్రవాదుల ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి కలిసి పనిచేస్తున్నాయన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రితో
# భట్టి చర్చ

మొదటి పేజీ తరువాయి

మౌలిక వసతులను వివరించిన భట్టి విక్రమార్క, మానవ వనరుల అభివృద్ధికి రాష్ట్రం చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలిపారు. యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరించిన డిప్యూటీ సీఎం, ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదిత ప్రాజెక్టులకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మినహాయింపు కోరారు.

**కేంద్రానికి కృతజ్ఞతలు :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన డిప్యూటీ సీఎం, తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సహాయం కోరారు. ఎస్ఏఎస్‌సీఐ కింద రూ.5,000 కోట్ల ప్రత్యేక సహాయం, విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని విన్నవించారు. సాస్కీ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రాష్ట్రాలకు 50 ఏళ్ల వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్న సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు :** 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమని కేంద్ర మంత్రికి వివరించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అయినప్పటికీ 2014 నుంచి 2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థలు (ఎస్‌వీపీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు :** అయినా విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని ప్రస్తావించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిర్మలా సీతారామన్?కి తెలిపారు. జిల్లాల వారీగా కొత్త మెడికల్ కళాశాలలు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వంతో కూడిన సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయని కేంద్రమంత్రికి వివరించారు.

**విద్యారంగ రూపాంతరానికి రూ.30,000 కోట్లు :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ రూపాంతరానికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని ప్రస్తావించారు. ఇందులో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

# భానుడి భగభగలు

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు.తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ల, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# ఐటీ రంగం విస్తరణ
## సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్..

మొదటి పేజీ తరువాయి

ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ..**

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

# పాకిస్థాన్, ఉగ్రవాదుల భాష

మొదటి పేజీ తరువాయి

సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు సూచించడం తీవ్ర దుమారం రేపింది. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుకుంటూ బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. పొదుపు కోసం పిలుపునిచ్చిన ప్రధానియే వాటిని పాటించడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది.రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉందని బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. అక్కడి నేతలు చెప్పినట్లుగానే రాహుల్ గాంధీ మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిని అవమానించడం అతడికి అలవాటుగా మారిందని అన్నారు.రాహుల్ గాంధీ భాష పాకిస్థాన్ నాయకుల్లా ఉందని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రపంచానికి తెలుసని, రాహుల్ గాంధీ నుంచి ప్రశంసలు అవసరం లేదని విమర్శించారు. దేశంలో అశాంతిని రగుల్చాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని అన్నారు. కానీ మోదీ, అమిత్ షాలకు ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ మరిచిపోకూడదని వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ అన్నారు. ప్రధానిని అనడం ద్వారా రాహుల్ గాంధీ 140 కోట్ల మంది ప్రజలను దేశద్రోహులుగా పేర్కొన్నట్లే అన్నారు. ఆయన భాష పాకిస్థాన్, ఉగ్రవాదులను పోలి ఉందని విమర్శించారు.భారత రాజ్యాంగాన్ని కూల్చివేసే పనిని కాంగ్రెస్ చేపట్టిందని సీనియర్ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ అన్నారు. వాస్తవానికి రాహుల్ గాంధీ ఈ రోజు ఏవైతే మాట్లాడుతున్నారో, నాడు ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. అవమానకరమైన భాషను ఉపయోగించడం కాంగ్రెస్ ముఖ్య నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాని మోదీని దూషించడం, ఆరెస్సెస్‌ను దూషించడం వారికి పరిపాటిగా మారిందని అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు.

## ఏ తండ్రైనా కుమారుడిని
# పోలీసులకు అప్పగిస్తారా?

మొదటి పేజీ తరువాయి

కొంతమంది స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తాను కొత్త పార్టీ పెడతానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చిత్తశుద్ధితో పని చేసే కార్యకర్తను తానని, కేసీఆర్‌ను గద్దె దించినందున తమపై కోపం ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఫేక్ సోషల్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారని విమర్శించారు.భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలేనని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కమిట్‌మెంట్‌తో పని చేసే పార్టీ కార్యకర్తను తానని, చివరి కోరిక ఏంటని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటారని చెప్పారు. తాను ఎలాంటి వాడినో కార్యకర్తలకు తెలుసన్నారు. తన కుమారుడు భగీరథ్ అరెస్ట్ తర్వాత తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్?, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

**కేసు విచారణలో పోలీసులకు సహకరించాలని చెప్పాను**

కేంద్రమంత్రి పదని నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి బండి సంజయ్‌ను ప్రశ్నించగా, ఆయన స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్ (బీఆర్ఎస్ పార్టీ)కి లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరని గుర్తు చేశారు. ఫామ్‌హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని ఎద్దేవా చేశారు.ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని వెల్లడించారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఫేక్ సోషల్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారని, కన్న కుమారుడిని పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. విచారణకు సహకరించాలనే తన కుమారుడిని అప్పగించానని, కేసు విచారణలో పోలీసులకు సహకరించాలని తానే చెప్పానని తెలిపారు.

**అరెస్టు చేశారా? లేక లొంగిపోయారా?**

బండి భగీరథ్‌ని పట్టుకోవడానికి 5 స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని బండిసంజయ్ నివాసానికి సైతం వెళ్లి తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించినట్లు మే 16న రాత్రి 8 గంటల సమయంలో బండి సంజయ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రకటించారు. ఆ తర్వాత కొద్దిసేపటికే భగీరథ్‌ను అరెస్టు చేశామంటూ సైబరాబాద్ పోలీసులు తెలిపారు. పోలీస్ అకాడమీ (అప్పా జంక్షన్) సమీపంలో అదుపులోకి తీసుకుని నేరుగా పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# మరో సెక్షన్

మొదటి పేజీ తరువాయి

అకౌంట్లను కూడా మాయం చేశాడు. అరెస్ట్ అనంతరం పోలీసులు ఫోన్‌ను స్వాధీనం చేసుకోగా, అందులో సిమ్ కార్డ్ లేకపోవడం, ఫోన్ ఖాళీగా ఉండటంతో.. సాక్ష్యాలను ధ్వంసం చేసిన నేరం కింద పోలీసులు ఈ కేసులో అదనంగా బీఎన్ఎస్ సెక్షన్ 238ను (గతంలో ఐపీసీ 201) జోడించారు. చట్టం నుంచి తప్పించుకోవడానికి ఫోన్‌ను పలుమార్లు ఫార్మాట్ చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు, నిందితుడి కంటే వంద రెట్లు పవర్‌ఫుల్ టెక్నాలజీతో ఉచ్చు బిగించేందుకు సిద్ధమయ్యారు.ఐఫోన్ సెక్యూరిటీ ఫీచర్లు కఠినంగా ఉన్నప్పటికీ, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిపుణుల వద్ద ఉన్న 'సెలెబ్రైట్' వంటి అంతర్జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ల ద్వారా డిలీట్ అయిన చాటింగ్, వీడియోలు, ఫొటోలను రికవరీ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఐఫోన్ అంతర్గత మెమొరీని పూర్తిగా ఫ్యాక్టరీ రీసెట్ చేసినా, ఐక్లౌడ్ బ్యాకప్ సర్వర్ల నుండి డేటాను సేకరించేందుకు, అవసరమైతే కోర్టు ద్వారా యాపిల్ సంస్థను సంప్రదించేందుకు సైతం సిద్ధమవుతున్నారు. వీటితో పాటు, నిందితుడు ఫోన్ స్విచ్చాఫ్ కావడానికి ముందు ఎక్కడ ఉన్నాడు, ఎవరితో మాట్లాడాడు, ఆశ్రయం కల్పించిన తెరవెనుక సూత్రధారులు ఎవరు అనే వివరాల కోసం సెల్ టవర్ మ్యాపింగ్, కాల్ డేటా రికార్డులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.ఈ సాంకేతిక ప్రక్రియల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, కేసును పటిష్టంగా కోర్టు ముందు నిలబెట్టేందుకు పోలీసులు 'ప్లాన్ బి'ని కూడా సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా బాధితురాలి ఫోన్‌ను మరో కీలక సాక్ష్యంగా మార్చనున్నారు. నిందితుడు బాధితురాలికి పంపిన బెదిరింపు సందేశాలు, ఫొటోలు, వీడియోలను 'రిసీవ్డ్ డేటా' రూపంలో సేకరించి, వాటిని ధ్రువీకరించి కోర్టు ముందు ఉంచనున్నారు. పోక్సో కేసులో సాక్ష్యాల తారుమారుకు ప్రయత్నించడం నేర తీవ్రతను మరింత పెంచుతుందని చట్టపరమైన నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# వేద పాఠశాలలో దరఖాస్తుల స్వీకరణ..!

- అన్ని వర్గాల వారు అర్హులే
- విద్య, భోజనం, వసతి అన్నీ ఉచితమే
- ఆఫ్లైన్ విధానంలో స్వీకరణ
- వేదంతో పాటు పాఠశాల విద్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, జహీరాబాద్ :**
సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ వైదిక పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవస్థాపకులు పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో వేద విద్యను అభ్యసించేందుకు 5వ తరగతి ఉత్తీర్ణులై, 9 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలు అర్హులని పేర్కొన్నారు. వేదం పఠించే విద్యార్థులకు ఉచిత బోధనతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆరేళ్లపాటు శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు.ప్రవేశ, వర, ప్రవర కోర్సులు (అర్చక, పౌరోహిత్య, షోడశ సంస్కార విద్య) ద్వారా వేదాంత విజ్ఞానం బోధిస్తారని తెలిపారు. విద్యార్థులకు వేదాంతం, న్యాయం, యోగదర్శనం, ధ్యానం, భజన, గ్రంథపఠనం తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వేద విద్యతోపాటు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.దరఖాస్తులను ఆన్‌లైన్



విధానంలో కాకుండా ఆఫ్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు బర్దిపూర్ ఆశ్రమ కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు: 8639258008, 9177259329

## ఎండలు, వర్షాల నుంచి రక్షణ కల్పించేందుకు
# ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక కిట్ల అందించిన జిల్లా ఎస్పీ

**విధి నిర్వహణలో అప్రమత్తతతో ప్రజల భద్రతకు కట్టుబడి ఉండాలని సూచనలు**
**జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణమే సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ పోలీసుల ప్రధాన బాధ్యత**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఎండలు, వర్షాల నుంచి రక్షణ కల్పించేందుకు, విధి నిర్వహణలో ఉపయోగపడే మొత్తం 9 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్., సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల రాకపోకలు సజావుగా సాగేందుకు ఎండలు, వర్షాలను లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం, భద్రత మా బాధ్యత అని, ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించేందుకు ఈ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం కృషి



చేస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఇటువంటి చర్యలు ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ సిబ్బందికి అందజేసిన కిట్లలో క్యాప్, కూలింగ్ గ్లాసెస్, రిఫ్లెక్టివ్ జాకెట్లు -- 2, రెయిన్ కోట్లు, వాటర్ బాటిల్, లైటింగ్ బ్యాటన్, షోల్డర్ లైట్‌తో కూడిన బ్యాగ్ తదితర సామగ్రి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్ ప్రవీణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా
# సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి



తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్ కుమార్,ఎస్సైలు టి.నాగరాజు జీ.విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

# 'సూర్యాస్త్ర' సృష్టించిన బీభత్సం! ఈగ వాలినా ముక్కలు ముక్కలే

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20 :**
భారతదేశ స్వదేశీ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాలకు సరికొత్త ఊతమిస్తూ రక్షణ రంగంలో మరో అద్భుత మైలురాయి నమోదైంది. పుణెకు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ 'నిబే లిమిటెడ్' అభివృద్ధి చేసిన 'సూర్యాస్త్ర యూనివర్సల్ రాకెట్ లాంచర్ వ్యవస్థ' పరీక్షలు అత్యంత విజయవంతంగా ముగిశాయి. ఒడిశాలోని చాందీపూర్ ఇంటెరిమ్ టెస్ట్ రేంజ్ వేదికగా మే 18, 19 తేదీల్లో జరిగిన వరుస ప్రయోగాలు, నిర్దేశించుకున్న అన్ని మిషన్ లక్ష్యాలను అత్యద్భుతమైన కచ్చితత్వంతో సాధించినట్లు నిబే గ్రూప్ అధికారిక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.జనవరి 2026లో భారత సైన్యం అత్యవసర సేకరణ విభాగం కింద నిబే లిమిటెడ్‌కు ఒక కీలకమైన కొనుగోలు ఆర్డర్‌ను అందించింది. ఈ ప్రతిష్టాత్మక ఒప్పందంలో భాగంగానే 'సూర్యాస్త్ర' యూనివర్సల్ రాకెట్ లాంచర్‌తో పాటు, 150 కిలోమీటర్లు, 300 కిలోమీటర్ల సుదూర పరిధి గల ప్రత్యేక రాకెట్ల అభివృద్ధి, సరఫరా ప్రక్రియ అత్యంత వేగవంతమైంది. ఈ నేపథ్యంలోనే చాందీపూర్ వేదికగా జరిగిన రెండు రోజుల పరీక్షల్లో ఈ సరికొత్త వ్యవస్థ అమోఘమైన పనితీరును ప్రదర్శించింది. స్వల్ప, మధ్య, సుదూర పరిధిలోని లక్ష్యాలపై ఈ ఆయుధ వ్యవస్థ సామర్థ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా.. సుదూర లక్ష్యాలను సైతం ఇది అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని సేకరించిన డేటా ద్వారా ధృవీకరణ అయ్యింది.ప్రపంచ రికార్డు కచ్చితత్వం.. 'జజ్బా' సాంకేతికతతో అద్భుతం! ఈ పరీక్షల్లో సూర్యాస్త్ర రాకెట్లు నమోదు చేసిన కచ్చితత్వం అంతర్జాతీయ రక్షణ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

**150 కి.మీ పరిధిలో:**
ఈ రాకెట్లు కేవలం 1.5 మీటర్ల సి.ఇ.పి (వృత్తాకార దోష సంభావ్యత)ని నమోదు చేశాయి.

**300 కి.మీ పరిధిలో:**
అత్యంత సుదూరంగా ఉండే 300 కిలోమీటర్ల పరిధిలో సైతం కేవలం 2.0 మీటర్ల జజ్బాని నమోదు చేయడం



విశేషం. కర్నూలులో డీఆర్డీవో విశ్వరూపం.. గాల్లోనూ, నేలపైనా వేటాడే ఏకైక వెపన్!

**సి.ఇ.పి అంటే ఏంటి?**
రక్షణ రంగంలో ఉపయోగించే మందుగుండు లేదా రాకెట్ సామర్థ్యంలో కచ్చితంగా 50% పడిపోయే వ్యాసార్థాన్ని కొలిచే కీలక కొలమానాన్ని 'సి.ఇ.పి' అంటారు. ఈ వ్యాసార్థం ఎంత తక్కువగా ఉంటే, ఆ ఆయుధం అంత కచ్చితంగా లక్ష్యాన్ని తాకినట్లు లెక్క.
300 కిలోమీటర్ల దూరం ప్రయాణించినా రెండు మీటర్ల కంటే తక్కువ వ్యాసార్థంలో లక్ష్యాన్ని దెబ్బతీయడం ద్వారా, సూర్యాస్త్ర ప్రపంచంలోని అత్యంత ఖచ్చితమైన 'సుదూర రాకెట్ ఫిరంగి వ్యవస్థలలో' ఒకటిగా నిలిచింది. దీనివల్ల భారత సైన్యం శత్రువుల అత్యంత విలువైన స్థావరాలను, చుట్టుపక్కల ఎలాంటి అదనపు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కేవలం లక్షిత ప్రాంతాన్ని మాత్రమే పూర్తిగా నిర్వీర్యం చేయడానికి వీలవుతుంది.

**ఆధునిక యుద్ధరంగానికి గేమ్‌ఛేంజర్.!**
ప్రస్తుత ఆధునిక యుద్ధరంగంలో సాంప్రదాయిక ఫీల్డ్ ఫిరంగి రకానికి, భారీ బాలిస్టిక్ క్షిపణులకు మధ్య చాలా పెద్ద అంతరం ఉంది. సూర్యాస్త్ర వ్యవస్థ సరిగ్గా ఈ అంతరాన్ని భర్తీ చేస్తుంది. ఇది మన సాయుధ దళాలకు అత్యంత సరళమైన, వేగంగా ప్రతిస్పందించే , అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకున్న కచ్చితత్వ ఆయుధ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది.వాస్తవానికి ఈ సూర్యాస్త్ర రాకెట్లు ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ 'ఎల్బిట్ సిస్టమ్స్' రూపొందించిన ప్రెసైజ్ ఢ యూనివర్సల్ లాంచింగ్ సిస్టమ్ ఆధారిత రాకెట్లు. 'మేక్ ఇన్ ఇండియా' విధానానికి బలాన్ని చేకూరుస్తూ.. ఇప్పుడు వీటిని నిబే గ్రూప్ భాగస్వామ్యంతో పూర్తిస్థాయిలో భారతదేశంలోనే తయారు చేయడానికి రక్షణ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే భారత రక్షణ ముఖచిత్రం మరింత పటిష్టం కావడం ఖాయం.

# జహీరాబాద్ ప్రజల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, జహీరాబాద్ :**
జహీరాబాద్ పార్లమెంట్ పరిధి అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరగా, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

# ఆలింకో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తోందని భువనగిరి మండల విద్యాధికారి పి.నాగవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలింకో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని భువనగిరి పెన్షనర్స్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న లక్షల రూపాయల విలువైన ఉపకరణాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 17 మండలాల నుంచి 148 మంది దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల ఉపకరణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. చౌటుప్పల్, భువనగిరి, గుండాల మండలాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. అలాగే వీల్‌చైర్లు, సీపీ చైర్లు, రోలేటర్లు, వినికిడి యంత్రాలు, టీఎల్‌ఎం కిట్లు తదితర ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల విద్యాధికారి టి. సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్లు కిరణ్, రామచంద్రు, రవీందర్ రెడ్డి, సుధామణి, సంధ్యారాణి, సుజాత, ఆలింకో ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, సుమీత్ రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. వయోపరిమితి పెంచిన ప్రభుత్వం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, మెయిన్ డెస్క్:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసే అభ్యర్థులకు ప్రభుత్వం ఊహించని గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటి వరకూ ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారి వయసు 34 సంవత్సరాలుగా ఉండగా.. దానిని మరో 10 సంవత్సరాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలకు ట్రై చేసే అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ జీఓ జారీ చేసింది. నిరుద్యోగ యువత అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కానీ.. పెంచిన వయోపరిమితి డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులకు మాత్రమే వర్తిస్తుందని, యూనిఫాం సర్వీసుల ఉద్యోగాల పెంపుకు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలీస్, అగ్నిమాపక, ఎక్సైజ్ కంట్రోల్, జైలు, అటవీశాఖల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న 34 ఏళ్ల వయో నిబంధనే వర్తిస్తుందని స్పష్టం చేసింది.



# ప్రజానాట్యమండలి పోస్టర్లు ఆవిష్కరణ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
మే 25 న జరుగు తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక గ్రామంలో గల సిపిఐ ఆఫీసు నందు పోస్టర్ ఆవిష్కరణ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ వి. కొండల రావు, జిల్లా కార్యదర్శి నిమ్మల రాంబాబు సహాయ కార్యదర్శి కోటమర్తి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు కాటూరి రాము కామ్రేడ్ సాజిత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కళాకారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

# గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన సర్పంచ్ బొడ్డు భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కుర్రారం గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సర్పంచ్ బొడ్డు భాస్కర్ కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన ఏర్పాట్ల కోసం నిధులు కోరినట్లు బొడ్డు భాస్కర్ చెప్పారు. ఈ విషయంపై బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. పాండవుల బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెంటూర్ లో ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు

**పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న అనిల్ రెడ్డి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, సిద్దిపేట:**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూరు రాంసాగర్ పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించి అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నెంటూర్ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు నీరుడి నాగరాజు, ఉపాధ్యక్షులు లింగ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి లింగ ప్రశాంత్, సలహాదారులు కనకరాజు, మరియు ఆలయ కమిటీ సభ్యులు, నెంటూర్ గ్రామ సర్పంచ్ నాగరాజు, గౌరారం సర్పంచ్ కనకరాజు గౌడ్ గుంటిపల్లి సర్పంచ్ బొమ్మ స్వామీ మాజీ ఎంపీటీసీ సాయి గౌడ్, నెంటూర్ ఉపసర్పంచ్ ప్రదీప్ గౌడ్, వార్డ్ మెంబెర్ మహబూబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీచుగారి స్వామి, నాగరాజు, జిషాన్, పిట్ల కృష్ణ, కార్తీక్, శ్రీకాంత్, గణేష్ మరియు యువకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బీసీ రాజ్యమే:ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు నాయకులు, యువకులు టిఆర్పి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్, రాష్ట్ర కార్యదర్శి యం.శివవీర్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు మున్నూరు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా టిఆర్పి అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి, నియామక పత్రాలు అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా ఆకుల చంద్రశేఖర్, టౌన్ మైనార్టీ అధ్యక్షులుగా నజీర్, దేవరకద్ర ఇంచార్జ్‌గా మంగరాయి వెంకటేష్, దేవరకద్ర మండల ఇంచార్జ్‌గా మన్యం, ప్రధాన కార్యదర్శిగా మల్లేష్‌లను నియమించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు అన్ని వర్గాల ప్రజలు ఒకే జెండా కింద ఏకమవుతున్నారని తెలిపారు. తమ నాయకత్వంలో తెలంగాణలో నిజమైన బీసీ రాజ్యం స్థాపన ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం, అన్ని వర్గాల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతి బిడ్డల సంపూర్ణ మద్దతు ఉందని అన్నారు. బీసీ రాజ్య నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మల్లన్న గారి నాయకత్వానికి అండగా నిలవాలని నాయకులు



పిలుపునిచ్చారు. “సమాజంలో మార్పు,బీసీ రాజ్యాధికారం” అనే నినాదంతో కొనసాగుతున్న ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యువజన అధ్యక్షుడు జి. రవికుమార్ సహా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# బ్రిడ్జి శిలాఫలకం ధ్వంసం

**చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో మాజీ సర్పంచ్ ఫిర్యాదు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం పొట్టిమర్రి కాల్వపల్లి మధ్యన గల బ్రిడ్జి నిర్మాణం శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కాల్వపల్లి మాజీ సర్పంచి ఇంజ నరసయ్య రాజపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ లింగారెడ్డికి ఫిర్యాదు పత్రం అందజేసిన అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ... 29వ, తేది సెప్టెంబర్ 2021 వ రోజున బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన అప్పటి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేపట్టినట్టు అట్టి శిలాఫలకాని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, కాల్వపల్లి మాజీ సర్పంచి ఇంజ నరసయ్య, బిఆర్ఎస్ నాయకులు ఇంజ బాబు, రఘునాథపురం మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ తదితరులు ఉన్నారు.





# ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

**ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి**
**జిల్లా కలెక్టర్ అంకిత్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి ఎక్కువ పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్, మహిళా స్వయం సహాయక సంఘాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్ఎఫ్‌బీఎస్), చేయూత పథకం తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సీఈవో దివ్య అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వేగవంతం కావడానికి సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి, ఉపాధి హామీ కూలీలు పూర్తి స్థాయిలో పని దినాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం, చేయూత పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుడీఐడీ (యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ) కార్డులను అందరికీ అందేలా ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలు ఉదయం 5 గంటలకు పనిస్థలాలకు చేరుకొని విధులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మహిళా సంఘ భవనాలు తదితర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల హాజరు శాతం పెంచి కనీసం 40 రోజుల పాటు పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద బుక్ చేయగల నిధులపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. జల్ సంచయి జన్ భగీరథి పురస్కారాలను జిల్లా సాధించేలా అధికారులు కృషి



చేయాలని కోరారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్‌నెస్ అథెంటికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించి నగదు పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఎవరెస్ట్ ను అధిరోహించి...చరిత్ర సృష్టించనున్న

# బిఎస్ఎఫ్ మహిళా పర్వతారోహకులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, సెంట్రల్ డెస్క్ :**
సరిహద్దు భద్రతా దళం మహిళా పర్వతారోహకులు చరిత్ర సృష్టించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ పర్వతారోహకుల బృందం ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి ఒక చారిత్రాత్మక యాత్రను ప్రారంభించనుంది. ఇక సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) 1965లో స్థాపించారు. ఈ ఏడాది డైమండ్ జూబ్లీ ఉత్సవాలను జరుపుకుంటోంది. దేశ భద్రతకు నిబద్ధతతో కూడిన ఈ బృందం వందేమాతరం జాతీయ గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా “మిషన్ వందేమాతరం” ను చేపట్టింది. బిఎస్ఎఫ్ మహిళా పర్వతారోహణ బృందం ఈ మేరకు మే 21, 2026న మౌంట్ ఎవరెస్ట్ ను అధిరోహించేందుకు సిద్ధమైంది. ఈ యాత్ర మహిళా సాధికారతకు, దేశ గౌరవానికి చారిత్రక ఘనత అవుతుంది.బిఎస్ఎఫ్ లక్ష్యాలు జాతీయ గౌరవం, నారీ శక్తి వందన్ (మహిళా సాధికారత), సాహస స్ఫూర్తిని ప్రోత్సహించడమే. మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించడానికి పూర్తిగా మహిళలతో కూడిన బిఎస్ఎఫ్ బృందం చేపట్టిన తొలి ప్రయత్నం ఇది. జాతీయవాదాన్ని చాటిచెప్పేందుకు.. పర్వతారోహకులు ఎవరెస్ట్ శిఖరం పైనుంచే వందేమాతరం గీతాన్ని ఆలపించనున్నారు.బిఎస్ఎఫ్ ఎవరెస్ట్ బృందంలో లడఖ్ నుండి కౌసర్ ఫాతిమా, పశ్చిమ బెంగాల్ నుండి మున్‌మున్ ఘోష్, ఉత్తరాఖండ్ నుండి రబేకా సింగ్, లడఖ్/కార్గిల్ నుండి చెరింగ్ చోరోల్ ఉన్నారు. దేశంలోని విభిన్న ప్రాంతాల నుండి వచ్చిన ఈ నలుగురు పర్వతారోహకులు ధైర్యం, సంకల్పం, క్రమశిక్షణ, దేశ సేవ పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలుస్తున్నారు. ఈ యాత్రలో వారి భాగస్వామ్యం బిఎస్ఎఫ్ మహిళా సిబ్బంది సవాలుతో కూడిన సాహస ప్రయత్నాలలో పెరుగుతున్న పాత్రను, సామర్థ్యాలను స్పష్టం చేస్తుంది.ఈ మహిళా బృందానికి హిమాలయాలలోని అత్యంత కఠినమైన వాతావరణం, మంచు తుఫానులు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేలా కఠినమైన




శిక్షణను ఇచ్చారు. మే 21, 2026 తెల్లవారుజామున వాతావరణం అనుకూలిస్తే, శిఖరాన్ని అధిరోహించే తుది ప్రయత్నం జరగనుంది. “మిషన్ వందేమాతరం” ద్వారా బిఎస్ఎఫ్, జాతీయ సమైక్యత, మహిళా సాధికారత, దేశభక్తి, భారత్ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పాలని కోరుకుంటోంది. యువతలో శ్రేష్ఠత, దృఢత్వం, మాతృభూమి సేవ పట్ల స్ఫూర్తిని నింపడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యం.

# వెన్నారం గ్రామ కమిటీ ఏర్పాటు.. నాయకత్వానికి తాళ్లపల్లి రాము కృతజ్ఞతలు



**హైదరాబాద్ పల్స్ మే 20, మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో బుధవారం గ్రామ కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీలో తనకు బాధ్యతలు అప్పగించి సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కు తాళ్లపల్లి రాము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల నాయకులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు కాసం శేఖర్, మండల నాయకులు తాళ్లూరి హనుమ, ఆంగోతు వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు పసుపులేటి కళావతి వీరేందర్, సీనియర్ నాయకులు శెట్టి వెంకన్న, ఉప సర్పంచ్ ఓట్టే మల్లయ్య, వార్డ్ సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తాళ్లపల్లి రాము పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా పనిచేస్తానన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామస్థాయిలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తాళ్లపల్లి రాము స్పష్టం చేశారు.

# కాలం రవీందర్ రెడ్డిని పరామర్శించిన మాలోత్ నెహ్రూ నాయక్



**హైదరాబాద్ పల్స్, మే 20, మహబూబాబాద్ ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని ఆరోగ్య హాస్పిటల్‌లో గుండెపోటుతో చికిత్స పొందుతున్న డోర్నకల్, కురవి, సీరోల్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ బుధవారం పరామర్శించారు. ఆస్పత్రికి చేరుకున్న నెహ్రూ నాయక్ వైద్యులతో మాట్లాడి రవీందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని నెహ్రూ నాయక్ ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు కూడా ఆస్పత్రికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి నాని యాదవ్, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు, పై అధికారుల ఉత్తర్వులు అమలు చేయని పంచాయతీ కార్యదర్శి

### కలెక్టర్ కు పోస్టులో విన్నపం......

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం, చల్లూరు గ్రామంలో సర్వే నెంబరు 322/4, 2019 సంవత్సరంలో శ్రీ కన్స్ట్రక్షన్స్ డెవలపర్స్ అండ్ అదర్స్ అనే పేరు మీద డిటిసిపి హైదరాబాద్ వారి నుండి 70.240 ఎకరములకు టి.ఎల్.పి. నంబర్. 112/2019/ హెచ్.లేఅవుట్ పర్మిషన్ పొందారు. ఈ లేఅవుట్లో కే.శ్రీనివాసరావు భూమి ఉన్నదని తేది 19-సెప్టెంబర్ -2025న తెలంగాణా హైకోర్టును శ్రీనివాస్ ఆశ్రయించారు. డబ్ల్యూ.పి 28769/2025 హైకోర్టువారు తేది 24- సెప్టెంబర్ -2025న డిటీసిపి హైదరాబాద్ వారికి. 3వారలలో విచారణ చేసి తగుచర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు డిటీసిపి హైదరాబాద్ వారు ఇరు పార్టీలను పిలిచి విచారణ చేసి ఈ.టి.ఎల్.పి నంబర్. 112/2019/హెచ్. కాన్సల్ చేస్తూ తేది 24-జనవరి -2026 ఆర్డర్ పాస్ చేసారు. ఈ ఆర్డర్ ను అమలు చేయవలసినదిగా యాదాద్రి భువనగిరి జిల్లా డిపిఓ కి ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిపిఓ తేది 07- ఫిబ్రవరి 2026 చల్లూరు గ్రామ సెక్రెటరికి డిటీసిపి హైదరాబాద్ వారి ఆర్డర్ ను అమలు చేయవలసినదిగా మెమో జారిచేసారు. ఇప్పటి వరకు ఉన్నత అదికారుల ఆర్డర్ ను అమలుచేయలేదు. చల్లూరు గ్రామ సెక్రటరి మీద తగు చర్యలు తీసుకొని డిటీసిపి హైదరాబాద్ వారి ఆర్డర్ అమలు చేయవలసినదిగా శ్రీనివాస్ రావు కోరారు

# వాగులో చేపల వేటకు వెళ్లి విషాదాంతం.. కరెంట్ షాక్‌తో కుటుంబ పెద్ద మృతి



**హైదరాబాద్ పల్స్, మే 20, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామ సమీపంలోని వాగులో చేపల వేట విషాదాంతమైంది. కుటుంబ పోషణ కోసం చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందడం గ్రామాన్ని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. మృతుడు గ్రామానికి చెందిన చెరుకుపల్లి ఎర్రయ్య(38)గా గుర్తించారు. స్థానికుల వివరాల ప్రకారం.. ఎర్రయ్య ఉదయం గ్రామ సమీప వాగుకు చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ సమయంలో చేపలను సులభంగా పట్టుకునేందుకు విద్యుత్ ప్రవాహాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు శరీరానికి తగలడంతో ఒక్కసారిగా తీవ్ర షాక్‌కు గురై వాగులోనే కుప్పకూలిపోయాడు. అతనితో పాటు అక్కడ ఉన్న కొంతమంది గ్రామస్థులు ఈ దృశ్యాన్ని గమనించి వెంటనే అప్రమత్తమయ్యారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి ఎర్రయ్యను బయటకు తీసుకొచ్చి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. గ్రామస్థుల కథనం ప్రకారం ఎర్రయ్య కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉండేవాడని, అతని ఆకస్మిక మరణంతో భార్య, పిల్లలు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారని తెలిపారు. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్థులను కంటతడి పెట్టించాయి. ఈ ఘటనతో బూరుగుపాడు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. అదే సమయంలో చేపల వేట కోసం విద్యుత్ వినియోగించడం ఎంత ప్రమాదకరమో మరోసారి ఈ ఘటన స్పష్టం చేసింది.

# ప్రేమించి పెళ్లికి నిరాకరణ... ప్రియుడు ఇంటిముందు యువతి నిరసన

### "నాకు న్యాయం చేయాలి" అంటూ మౌన పోరాటం.. మాన్యతండలో ఉద్రిక్త పరిస్థితులు



**హైదరాబాద్ పల్స్, మే 20, మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చాపలతండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాన్యతండలో ప్రేమ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రేమించి పెళ్లి చేస్తానని నమ్మించి ఇప్పుడు మాట తప్పాడని ఆరోపిస్తూ ఓ యువతి ప్రియుడు ఇంటిముందు బుధవారం మౌన నిరసనకు దిగింది. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డోర్నకల్ మండలం దుబ్బతండాకు చెందిన ఆజ్మీర్ అనిత తెలిపిన వివరాల ప్రకారం.. మాన్యతండాకు చెందిన వాంగుడోత్ వినోద్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా తనతో ప్రేమ సంబంధం కొనసాగించాడని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి భవిష్యత్తుపై ఆశలు కల్పించాడని తెలిపింది. తనను పూర్తిగా నమ్మించుకుని ఇప్పుడు పెళ్లి విషయానికి వచ్చేసరికి తప్పించుకుంటూ దూరంగా ఉంటున్నాడని ఆరోపించింది. "అతని మాటలు నమ్మి నా జీవితాన్ని అతనితో ముడిపెట్టుకున్నాను. ఇప్పుడు ఎలాంటి సమాధానం చెప్పకుండా తప్పించుకుంటున్నాడు. నాకు న్యాయం జరిగే వరకు నా పోరాటం కొనసాగుతుంది" అంటూ యువతి ఆవేదన వ్యక్తం చేసింది. యువతి ప్రియుడు ఇంటి ఎదుట కూర్చొని నిరసన చేపట్టడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కొందరు పెద్దలు జోక్యం చేసుకుని ఇరువర్గాలతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఇదిలా ఉండగా ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందింది. బాధితురాలు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ప్రేమ పేరుతో మోసాలకు గురవుతున్న యువతుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. మహిళా సంఘాలు కూడా ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# ఉపాధి హామీ పనులకు వెళ్లి వడదెబ్బతో కూలీ మృతి



**హైదరాబాద్ పల్స్, మే 20, మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం అమ్మాపాలెం గ్రామంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోడపట్ల బాలయ్య ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో తీవ్ర ఎండ ప్రభావానికి గురై అస్వస్థతకు లోనయ్యాడు. పనులు చేస్తుండగానే ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో అక్కడ ఉన్న తోటి కార్మికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే బాలయ్యను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వడదెబ్బ కారణంగానే ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు బాలయ్య మృతితో అమ్మాపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్థులను కలచివేశాయి. ఉపాధి కోసం పనులకు వెళ్లిన వ్యక్తి ఇలా ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# జూకంటి వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిసిసిబి గొంగిడి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన జూకంటి వెంకట్ రెడ్డి మృతిచెందగా బుధవారం కుటుంబ సభ్యులు అయిన మాజీ ఎంపీపీ జూకంటి అరుణ బుచ్చిరెడ్డి లను మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఆలేరు కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లేశం గౌడ్, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నాగిర్తి జనార్దన్ రెడ్డి, అంజిరెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ గందమల్ల సురేష్, వెంకటపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకును నేనే పోలీసులకు అప్పగించాను : బండి సంజయ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, మెయిన్ డెస్క్ :** పోక్సో కేసులో నా కొడుకును నేనే పోలీసులకు అప్పగించాను అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కోర్టులో కేసు నడుస్తుంది.. విచారణ జరిగి నిజాలు బయటకు రావాలన్నారు. బండి సంజయ్ బుధవారం మీడియాతో మాట్లాడారు.


**కుమారుడి అరెస్టుపై సంజయ్ వ్యాఖ్యలు ఇలా..**

'కోర్టు పరిధిలో ఉంది.. కన్నకొడుకును ఓ తండ్రి పోలీసులకు స్వయంగా అప్పగించినటువంటి సందర్భం ఏదైనా ఉందా..? ఇవాళ కన్న కొడుకును నేను తీసుకెళ్లి విచారణకు సహకరించాలని అప్పజెప్పినా. కేసీఆర్ కొడుకు కేటీఆర్ ఫేక్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నాడు.. ఏం జరుగుతది.. ఏం జరగాలి.. ఏం జరిపించాలనేది ఆ కుట్రలన్నీ ఆయన్నే చేస్తున్నడు కాబట్టి ఆయనను అడిగితే సమాధానం చెప్తడు' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ప్రత్యేక విద్యుత్తు లైన్ ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికీ వ్యవసాయానికి ప్రత్యేక విద్యుత్తు లైను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి సర్పంచ్ ఇంజ లక్ష్మీ, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మంజూరి అయిన వెంటనే విద్యుత్తు డిఈ రాజపేట ఏఈ చంద్రశేఖర్ లు పనులు ప్రారంభించినందుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. కాల్వపల్లి గ్రామానికీ సపరేట్ ఫీడర్ లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేయడంతో కాల్వపల్లి గ్రామానికి ఫీడర్ శాంక్షన్ చేశారన్నారు.



## మాజీ ఐపీఎస్ దమయంతి సేన్ అంటే... మమతా బెనర్జీ కి

# ఎందుకు అంత భయం..!

**హైదరాబాద్ పల్స్, న్యూస్ మే 20, కోల్‌కతా:**
మాజీ ఐపీఎస్ అధికారిణి దమయంతి సేన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఆధ్వర్యంలో ఒక కీలక దర్యాప్తు పదవిలోకి తిరిగి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ మహిళలపై జరుగుతున్నట్లు ఆరోపించబడిన హింస, అఘాయిత్యాలపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి దమయంతి సేన్‌ను సభ్య కార్యదర్శిగా నియమించారు.ఇంతకీ ఆమె ఎవరు..? ఎందుకంత స్పెషల్..? ఓసారి ఆమె ఏ కేసులో పాపులరైందో తెలుసుకోవాలి... పశ్చిమ బెంగాల్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారిణి దమయంతి సేన్ పేరు వినగానే కోల్‌కతా "పార్క్ స్ట్రీట్ సామూహిక అత్యాచారం" (2012) కేసు, ఆమె చూపిన అసాధారణ సాహసమే గుర్తొస్తుంది... అప్పట్లో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ కేసును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినప్పటికీ, ఆమె వెనక్కి తగ్గకుండా నిజాన్ని నిరూపించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది...

**పార్క్‌స్ట్రీట్ కేసు (2012) - టర్నింగ్ పాయింట్ ఘటన:**
ఫిబ్రవరి 2012లో కోల్‌కతాలోని ప్రసిద్ధ పార్క్ స్ట్రీట్ ప్రాంతంలో ఒక ఆంగ్లో-ఇండియన్ మహిళ (సుజెట్ జోర్డాన్) పై కారులో సామూహిక అత్యాచారం జరిగింది.

**రాజకీయ ఒత్తిడి...:**
అప్పట్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటనను ప్రభుత్వంపై బురదజల్లేందుకు జరిగిన "చిన్న కట్టుకథ" గా కొట్టిపారేసింది... తనకు అలవాటేగా ఆర్జీకర్ హత్యాచారంపై తలతిక్క కామెంట్లు కూడా చేసింది గుర్తుంది కదా...

**దమయంతి సేన్ పాత్ర...:**
ఆ సమయంలో దమయంతి సేన్ కోల్‌కతా పోలీస్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్‌కు జాయింట్ కమిషనర్‌గా ఉంది... సీఎం స్టేట్‌మెంట్ ఇచ్చినప్పటికీ, దమయంతి సేన్ రాజకీయ ఒత్తిళ్లకు లొంగలేదు... బాధితురాలి ఫిర్యాదులో నిజముందని నమ్మిన ఆమె, స్వయంగా విచారణను లీడ్ చేసింది...

**నిజం నిరూపణ...:**
శాస్త్రీయ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ సేకరించి, నిందితులను గుర్తించి, అది నిజంగానే సామూహిక అఘాయిత్యం అని మీడియా ముందు ధైర్యంగా ప్రకటించింది...

**బదిలీ - ప్రతీకారం:**
నిజాయితీగా పనిచేసి నిందితులను పట్టుకున్నందుకు ఆమెకు దక్కిన బహుమతి "స్థానచలనం". ముఖ్యమంత్రి ప్రకటనకు భిన్నంగా నివేదిక ఇచ్చిన కొద్ది రోజులకే, దమయంతి సేన్‌ను కోల్‌కతా డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ నుండి బారక్‌పూర్‌లోని పోలీస్ ట్రైనింగ్ స్కూల్‌కు (కంపారేటివ్‌గా లూప్ లైన్ పోస్టింగ్) బదిలీ చేశారు. మమతకు ఇలాంటి ఆఫీసర్లంటే అస్సలు పడదు కదా...కానీ, ఈ బదిలీ ఆమె ఇమేజ్‌ను మరింత పెంచింది... పత్రికలు, ప్రజలు ఆమెను ఒక రియల్ లైఫ్ హీరోగా కొనియాడారు... ఆమె వేసిన బలమైన పునాది వల్లే 2015లో కోల్‌కతా కోర్టు ఈ కేసులోని నిందితులకు కఠిన శిక్ష విధించింది...

**ఆ తర్వాత కెరీర్.. తిరిగి కోల్‌కతాకు..**



బదిలీల తర్వాత కూడా ఆమె తన శైలిని మార్చుకోలేదు. డార్జిలింగ్ ఐజీగా, క్రైమ్ బ్రాంచ్ సిఐడి లో కీలక బాధ్యతలు నిర్వహించింది.విచిత్రం ఏమిటంటే, 2019లో కోల్‌కతాలో శాంతిభద్రతల సమస్యలు, మహిళలపై నేరాలు పెరిగినప్పుడు.. మళ్లీ సమర్థురాలైన అధికారి అవసరం పడటంతో మమతా బెనర్జీ ప్రభుత్వమే ఆమెను తిరిగి కోల్‌కతా పోలీసు విభాగానికి (స్పెషల్ సిపి గా) పిలిపించింది. ఏప్రిల్ 2022లో కలకత్తా హైకోర్టు రాష్ట్రంలో జరిగిన కొన్ని కీలక అత్యాచార కేసుల విచారణ పర్యవేక్షణ బాధ్యతలను కూడా నేరుగా దమయంతి సేన్‌కే అప్పగించింది. కోర్టుకు సైతం ఆమెపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శన

# మోదీ నేపథ్యం.. కాంగ్రెస్‌కు ఎప్పుడూ కంటగింపే : ఎన్. రామచందర్ రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, మెయిన్ డెస్క్ :**
ప్రధాని నరేంద్ర మోదీ సామాన్య నేపథ్యం కాంగ్రెస్ నాయకత్వానికి ఎప్పుడూ కంటగింపుగానే ఉంటుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు అన్నారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ ఉపయోగించిన అవమానకరమైన భాష అత్యంత దురదృష్టకరం, తీవ్రంగా ఖండించదగినది అని ఆయన పేర్కొన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి.. అంకితభావం, కఠోర శ్రమ, నిస్వార్థ సేవతో దేశాన్ని నడిపిస్తున్న ఒక గొప్ప నాయకుడిని ఏమాత్రం జీర్ణించుకోలేని ఆ పార్టీ మానసిక స్థితికి ఇది అద్దం పడుతోంది అని రామచందర్ రావు మండిపడ్డారు.రాహుల్ గాంధీ వాడిన పదాలు కాంగ్రెస్ నాయకత్వం యొక్క సంస్కృతిని, వారి అహంకారాన్ని బట్టబయలు చేస్తున్నాయి. మోదీ ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చారని, వెనుకబడిన వర్గానికి చెందినవారనే ఒకే ఒక్క కారణంతో కాంగ్రెస్ నేతలు పదేపదే ఆయనను అవమానిస్తున్నారు. గత 12 ఏళ్లుగా.. గ్రామాలు, పేదలు, రైతులు, కార్మికులు, పీడిత, అణగారిన వర్గాల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందుకే 140 కోట్ల మంది భారతీయులు ఆయన నాయకత్వంపై అచంచలమైన విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుతున్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రధాని మోదీని ఎంతగా అవమానిస్తే, భారతదేశ ప్రజలు ఆయనకు అంత బలంగా అండగా నిలుస్తారు. ఆ పార్టీ అహంకారాన్ని ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా పదేపదే తిప్పికొడుతూనే ఉంటారని రామచందర్ రావు స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి గౌరవాన్ని మంటగలపడమే కాకుండా, 140 కోట్ల మంది పౌరుల మనోభావాలను దెబ్బతీశాయి. భారత ప్రజాస్వామ్య విలువల పట్ల వారికున్న అగౌరవాన్ని ప్రదర్శించాయి. బాధ్యతారాహిత్యమైన, ఆమోదయోగ్యం కాని ఈ వ్యాఖ్యలకు గాను రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్ చేశారు.




## ఆపరేషన్ ఆక్టోపస్ 3.0'..

# సైబర్ నేరగాళ్ల 'సిమ్' నెట్‌వర్క్ బట్టబయలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, మెయిన్ డెస్క్:**
అమాయకులను దోచుకుంటున్న కిలాడీ సైబర్ నేరగాళ్ల నెట్‌వర్క్‌పై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సైబర్ కేటుగాళ్లకు సపోర్టుగా ఉంటూ వారికి నకిలీ సిమ్ కార్డులు సరఫరా చేస్తున్న భారీ ముఠాను ఛేదించారు. అత్యంత రహస్యంగా, వ్యూహాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్ 3.0' ద్వారా దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించి ఏకంగా 66 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

**7 రోజులు.. 18 టీమ్స్..**
హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైబర్‌క్రైమ్ విభాగం ఈ భారీ ఆపరేషన్ కోసం మొత్తం 18 స్పెషల్ టీమ్స్‌ను రంగంలోకి దించింది. దాదాపు 7 రోజుల పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈ బృందాలు మెరుపు దాడులు నిర్వహించాయి. ఈ సోదాల్లో సైబర్ నేరగాళ్లు నేరాల కోసం వినియోగిస్తున్న, యాక్టివేట్ చేసి ఉన్న 1,194 'ఘోస్ట్ సిమ్ కార్డుల'ను పోలీసులు గుర్తించి సీజ్ కూడా చేసుకున్నారు.ఇతర గుర్తింపు కార్డులతో తీసుకున్న ఈ సిమ్ కార్డుల ద్వారానే నిందితులు రూ.కోట్లలో సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లుగా ప్రాథమిక విచారణలో బట్టబయలైంది. అయితే, ఈ అంతరాష్ట్ర ముఠా అరెస్టుతో దేశవ్యాప్తంగా వందలాది సైబర్ నేరాల లింకులు బయటపడే అవకాశం ఉందని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు నిందితుల నుంచి భారీగా మొబైల్ ఫోన్లు, ఖరీదైన ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డిస్క్‌లు, ఫేక్ ఐడీ కార్డులు సీజ్ చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.



## మొక్కులు చెల్లించుకున్న

# మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నార్ముల్ డైరీ ఆర్థిక సంక్షోభంలో గడిచిన కొద్ది కాలంగా అనేక విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న సందర్భంలో యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి పాదాల వద్ద ఫిబ్రవరి7 తేదీన రాజపేటకు చెందిన మదర్ డైరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్ వేడుకోవడం జరిగింది. డైరీ పైన కమ్ముకున్న నీలి నీడలు తొలగి పోవాలని రైతులకు రావాల్సిన బకాయి బిల్లులు రావాలని, డైరీని నమ్ముకున్న కార్మికులకు న్యాయం జరగాలని కోరుకోవడం జరిగింది. స్వామి వారు కరుణించి ప్రభుత్వం ఎన్డీడీబీతో ఒప్పదం కుదుర్చుకోవడంతో తిరిగి నార్ములు డైరీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని సందిల భాస్కర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తల్లి లాంటి డైరీ కి పాలు పోసి డైరీ మనుగడకు సహకరించాలని సందిల భాస్కర్ గౌడ్ కోరారు.



# అర్హులందరికీ జాబ్ కార్డులు అందించాలి

## : జిల్లా కలెక్టర్ ఆదేశాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, సంగారెడ్డి ప్రతినిధి :**
ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాని కిషోర్, సెర్ప్ సీఈవో దివ్య అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఆర్ఇజీఎస్, మహిళా స్వయం సహాయక సంఘాలు, చేయూత పథకం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి కూలీల సంఖ్య పెంచడంతో పాటు అర్హులైన వారికి కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని సూచించారు. కూలీలు పూర్తి స్థాయిలో పని దినాలను వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూడీఐడీ కార్డులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చూడాలని, మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలు ఉదయం 7 గంటలలోపు పని ప్రదేశాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ ఉమా హారతి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, అడిషనల్ పీడీలు సూర్యారావు, బాల్రాజ్, ఎంపీడీవోలు, ఏపీఎంలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒకరి కోసం అందరం అందరి కోసం ప్రతి ఒక్కరు

**యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి**

**వై. విజయ టీచర్ కుటుంబానికి 6 లక్షల చెక్కు అందజేత**







**జహీరాబాద్ మే 20 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పి ఎస్ రాయిపల్లి గ్రామంలో పని చేస్తున్న వై. విజయ టీచర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం వల్ల వారు టి ఎస్ యు టి ఎఫ్ సభ్యులు మరియు కుటుంబ సంక్షేమ నిధి లో ఉన్నందున వారి కుటుంబానికి స్కీమ్ తరఫున ఎంపి డి ఓ సమావేశ మందిరం జహీరాబాద్లో సంస్మరణ సభ నిర్వహించి విజయ టీచర్ కుటుంబ సభ్యులకు 6 లక్షల చెక్కు ను జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనుస్ చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒకరి కోసం అందరం - అందరి కోసం ప్రతి ఒక్కరు అనే నినాదం తో ప్రారంభమైన ఈ (యఫ్ డబ్ల్యూ ఎఫ్ ) స్కీమ్ రాష్ట్ర వ్యాప్తంగా 60 మందికి 3,60,00,000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది అని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా ఉపాధ్యాయుల కుటుంబానికి భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా టి ఎస్ యు టి ఎఫ్ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ బాగు కోసం నిరంతరం పనిచేయడమే కాకుండా సామాజిక స్పృహ తో ఎన్నో సహాయకకార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ స్కీమ్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.అశోక్ ప్రధాన కార్యదర్శి బి. సాయిలు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ ఇదే కాశీనాథ్ కోశాధికారి బి. శ్రీనివాసరావు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కన్వీనర్ బి .సాయి తేజ, కార్యదర్శులు ఎం శామయ్య, బి. అరుణశ్రీ, ఎండి. సంయుద్దీన్, ఏ. జగన్మోహన్, బి. ఏశప్ప, ఆర్. సింహాచలం, సిహెచ్. విప్పల్, ఎండి సిరాజ్, ప్రశాంత్ కుమార్, బి .శివరాజ్ నాయకులు ఎస్. ముకుంద, యాదయ్య, మాణిక్యం, నాగమణి, సౌభాగ్య, రమాదేవి, క్రాంతి కుమార్, వెంకటేష్ యోహాను, జనార్ధన్ మరియు ఉపాధ్యాయులు మక్సుద్ అహ్మద్. మన్సూర్ అలీ ఖాన్. రవికుమార్, యాదుళ్ళ, అమృత్, శివ శేఖర్, వహబ్ తదితరులు పాల్గొన్నారు

## ముంబైలో ఉద్రిక్తత..బాంద్రా 'గరీబ్ నగర్' మురికివాడల కూల్చివేత, పోలీసులపై రాళ్లదాడి!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, ముంబై:** ముంబైలోని బాంద్రా ఈస్ట్ స్టేషన్ సమీపంలో ఉన్న 'గరీబ్ నగర్' మురికివాడల తొలగింపు ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు వెస్ట్రన్ రైల్వే అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు నడుమ బుధవారం ఇక్కడి అక్రమ నిర్మాణాల కూల్చివేతను ప్రారంభించారు. ఈ క్రమంలో ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు అధికారులపై, పోలీసులపై రాళ్లు రువ్వడంతో పరిస్థితి అదుపు తప్పింది. జనాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది, అలాగే పలువురిని అరెస్ట్ చేశారు. రైల్వే స్థలంలో దశాబ్దాలుగా వెలిసిన ఓ అక్రమ మతపరమైన కట్టడంతో పాటు దాదాపు 400కు పైగా బహుళ అంతస్తుల నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. తరాల తరబడి నివసిస్తున్న ఇళ్లు కళ్లముందే కూలిపోతుంటే మహిళలు, పిల్లలు కన్నీరుమున్నీరయ్యారు. 2021 ఆగస్టులో జరిగిన సర్వే ప్రకారం కేవలం 100 కుటుంబాలు మాత్రమే పునరావాసానికి అర్హులుగా తేలడంతో, మిగిలిన వందలాది కుటుంబాల భవిష్యత్తు ఇప్పుడు అంధకారంలో పడింది. శాంటాక్రూజ్–ముంబై సెంట్రల్ కారిడార్‌లో రైల్వే 5, 6వ లైన్ల విస్తరణ కోసం ఈ భూమిని సేకరిస్తున్నారు. ఈ విస్తరణ ద్వారా ముంబై నుంచి 50 కొత్త రైళ్లను నడపడానికి, సబర్బన్ రైళ్ల రద్దీని తగ్గించడానికి మరియు లోకల్, లాంగ్ డిస్టెన్స్ రైళ్లను వేరు చేయడానికి వీలవుతుంది. అంతేకాకుండా, పక్కనే ఉన్న బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో బుల్లెట్ రైలు స్టేషన్ వస్తుండటంతో ఈ ప్రాంత వాణిజ్య అభివృద్ధికి కూడా ఈ స్థలం ఎంతో కీలకం. రైల్వే భద్రత, ట్రాక్‌ల పక్కన వ్యర్థాల లెక్కింపు వంటి సమస్యలను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఈ కూల్చివేతలకు అనుమతించింది. అయితే ముంబైని అంతర్జాతీయ నగరంగా మార్చే క్రమంలో మౌలిక వసతుల కల్పన ఎంత ముఖ్యమో, రాత్రికి రాత్రే సర్వస్వం కోల్పోయిన ఇలాంటి పేద ప్రజలకు పునరావాసం కల్పించడం కూడా అంతే ముఖ్యమని సామాజిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రాజపేటలో మెడికల్ షాప్ ల బంద్ సక్సెస్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : దేశవ్యాప్త మెడికల్ షాప్ ల బంద్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజపేట మండలంలో మెడికల్ షాపుల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా మెడికల్ షాపులను పూర్తిగా బంద్ చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ న్యాయమైన కోర్కెలను సాధించుకునేందుకు మెడికల్ షాపులను బందు చేసినట్లు సహకరించిన కస్టమర్ దేవుళ్లకు యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ కమిటీ సభ్యులు నంగునూరు సోమయ్య కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల మెడికల్ షాపుల యజమానులు ఉన్నారు.

## భువనగిరిలో ఘోర ప్రమాదం..లారీ ఢీకొని ఇద్దరు యువకులు మృతి!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం వద్ద హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న అతివేగపు లారీ, ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న చందుపట్లకు చెందిన జమ్ముల లక్ష్మీకాంత్ (30), సంగారెడ్డికి చెందిన కె. ప్రమోద్ (32) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న భువనగిరి టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# సరస్వతీ పుష్కరాలు, ఈరోజే తొలి స్నానం..
# కాళేశ్వరంలో ఈ సారి ప్రత్యేకంగా..!!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, తెలంగాణ బ్యూరో:** సరస్వతి అంత్య పుష్కరాలకు సర్వం సిద్ధమైంది. కాళేశ్వరం త్రివేణ సంగమ తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. నేడు (గురువారం) ఉదయం 5.43 నిమిషాలకు కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ తొలి స్నానం ఆచరించిన అనంతరం అంత్య పుష్కరాలు ఆరంభమవుతాయి.. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిరోజు పుష్కర స్నానం ఆచరిస్తారు.. 12 రోజుల పాటు జరిగే అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జూన్ 1వ తేదీతో పుష్కరాలు ముగియనున్నాయి. సరస్వతీ నది అంత్య పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో గురువారం ప్రారంభమై వచ్చే నెల ఒకటిన ముగియనున్నాయి. 2025 మేలో జరిగిన తొలి సరస్వతి పుష్కరాలకు 35 లక్షల మంది భక్తులు రాగా ఇప్పుడు 40 లక్షల మంది హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి గురువారం పుషరాలను ప్రారంభించక సీఎం, గవర్నర్ పవిత్ర స్నానం ఆచరిస్తారని అధికారులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 3,360 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపజేస్తూ పురుషులకు 50 అదనపు చార్జీ నిర్ణయించారు. కాళేశ్వరంలో 4.38 ఎకరాల్లో తాత్కాలిక బస్ స్టేషన్, 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో 10 వైద్యశిబిరాలు,10 పడకలతో రెండు మెడికల్ క్యాంపులు, 30 మంది డాక్టర్లు..420 మంది వైద్యసిబ్బందిని కేటాయించారు.



**జూన్ 1 వరకు కొనసాగనున్న పుష్కరాలు**

సరస్వతీ నది అంత్య పుష్కర మహోత్సవాలకు కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రం సిద్ధమవుతున్నది. రూ. 23 కోట్లతో వివిధ పనులు ప్రారంభించింది. ఆది ముక్తీశ్వరస్వామి ఆలయ క్రాస్ రోడ్డు నుంచి సరస్వతీ ఘాట్‌వరకు బీటీ రోడ్డు, మ్యూజియం, కన్నెపల్లి నుంచి మెయిన్ ఘాట్ వరకు పాత నక్ష రోడ్డు, నాగదేవత ఆలయం, వీఐపీ ఘాట్ నుంచి మెయిన్ ఘాట్ వరకు తాత్కాలిక రోడ్డు, జ్ఞాన సరస్వతీ ఘాట్ వద్ద బాహుబలి సెట్, ఫ్లాట్‌ఫాం, విద్యుత్, ఆలయ ప్రాకారం, మరుగుదొడ్లు, ప్రసాద కౌంటర్ పనులు కొనసాగుతున్నాయి. గోదావరి నదిలో టెంట్ సిటీ (40 రూములు) ఏర్పాటు చేస్తున్నారు. పుష్కరాలకు రోజుకో పీఠాధిపతి హాజరుకానుండగా 21న మహాగణపతి పూజతో ప్రారంభమై జూన్ ఒకటిన మహాపూర్ణాహుతితో అంత్య పుష్కరాలు ముగియనున్నాయి.

# పహల్గాం ఉగ్రదాడి కేసులో ఎన్.ఐ.ఏ ఛార్జ్‌షీట్..
## పాకిస్తాన్ అబద్ధాలు బట్టబయలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, సెంట్రల్ డెస్క్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన టెర్రరిస్టుల మారణహోమం వెనుక పాకిస్తాన్ కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ పక్కా ఆధారాలతో సహా బట్టబయలు చేసింది. ఈ కేసుపై ఎన్ఐఏ కోర్టులో సమర్పించిన సుదీర్ఘ ఛార్జ్‌షీట్‌లో ఉగ్రవాదులు, వారి పాక్ హ్యాండ్లర్ల మధ్య ఉన్న టెక్నికల్, నెట్‌వర్క్ సంబంధాలను బట్టబయలు చేస్తూ దాయాది అబద్ధాలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ దాడి అంతా పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' రచించిన వ్యూహం ప్రకారం జరిగిందని ఎన్ఐఏ స్పష్టం చేసింది.

**లాహోర్, కరాచీల్లో కొన్న మొబైల్స్..**

అయితే, 'ఆపరేషన్ మహాదేవ్' లో భద్రతా దళాల చేతిలో హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఇద్దరి వద్ద దొరికిన మొబైల్ ఫోన్లపై ఎన్ఐఏ ఫోరెన్సిక్ దర్యాప్తు చేపట్టింది. ఈ ఫోన్ల తయారీ సంస్థ జియోమీ లొకేషన్, సప్లై చైన్ రికార్డులను పరిశీలించగా షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. అందులో ఓ ఫోన్ లాహోర్‌లోని కోట్ లఖ్‌పత్ ఇండస్ట్రియల్ ఏరియాలో, మరొకటి కరాచీలోని షహ్-ఎ-ఫైసల్‌లో అమ్ముడైనట్లుగా జియోమీ ఇండియా ధృవీకరించింది. దాడికి సంబంధించిన లాజిస్టికల్ సాయం, బార్డర్ అవతలి నుంచే అందిందనడానికి ఇది బలమైన సాక్ష్యంగా నిలిచింది.




**ఐపీ అడ్రస్ దొరికిందిలా..**

పహల్గాం టెర్రర్ అటాక్ జరిగిన వెంటనే ఉగ్రవాద సంస్థ టీఆర్‌ఎఫ్ 'కాశ్మీర్ ఫైట్' అనే టెలిగ్రామ్ ఛానల్ ద్వారా ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లుగా ప్రకటించింది. అయితే పై నుంచి వచ్చిన ఒత్తిడి పెరగడంతో తమ అకౌంట్ హ్యాక్ అయిందని, తమకు సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసింది. కానీ, ఎన్ఐఏ టెక్నికల్ టీమ్ ఆ టెలిగ్రామ్ ఛానల్ ఐపీ అడ్రస్‌లను ట్రాక్ చేయగా, అవి పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బట్టగ్రామ్, రావల్పిండి నుంచి ఆపరేట్ అయినట్లుగా విచారణలో తేలింది.

**ఎ1గా టాప్ కమాండర్ సైఫుల్లా..**

ఈ మొత్తం దాడికి లష్కరే తోయిబా టాప్ కమాండర్ సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్ ను ఏ1 నిందితుడిగా ఎన్ఐఏ చేర్చింది. పాక్‌లోని కసూర్ ప్రాంతంలో జన్మించిన సాజిద్ జట్, ఓ ఎన్‌కౌంటర్‌లో కాలు కోల్పోయి ప్రస్తుతం ఆర్టిఫిషియల్ కాలుతోనే తిరుగుతున్నాడు. అతడు లాహోర్, కసూర్ సేఫ్‌హౌస్‌ల నుంచి కూర్చుని దాడి జరుగుతున్న సమయంలో ఉగ్రవాదులకు లైవ్ కో ఆర్డినేట్స్ అందిస్తూ గైడ్ చేసినట్లుగా ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. సాజిద్ జట్ 2005లో ఇతడు కాశ్మీర్‌లోకి చొరబడి స్థానిక మహిళను వివాహం చేసుకున్నాడు. అనంతరం భార్యతో కలిసి పాక్ వెళ్లగా అతడి కొడుకు కాశ్మీర్‌లోనే ఉన్నాడు. తాజాగా ఎన్ఐఏ అతడి కొడుకు స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డ్ చేసింది. ప్రస్తుతం సాజిద్ జట్‌పై రూ.10 లక్షల రివార్డు కూడా ఉంది.

# నూతన మండల ఆధ్యక్షులకు
## నియామక పత్రాలను అందజేసిన ఎంపి చామల, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపాలి : విప్ బీర్ల ఐలయ్య**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాలకు సంబంధించిన నూతన పార్టీ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు కొత్త మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులను నియమించి వారికి అధికారిక నియామక పత్రాలను అందించారు. అలాగే ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల సత్యనారాయణను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియమితులైన వారిలో బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా చీర సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షునిగా దిరావత్ శంకర్ నాయక్, రాజపేట మండల అధ్యక్షునిగా బూడిద పెంటయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా మంగ సత్యనారాయణ, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షునిగా ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఆలేరు మండల అధ్యక్షునిగా గంధమల్ల అశోక్, మోటకొండూరు మండల అధ్యక్షునిగా గంగాపురం మల్లేష్, గుండాల మండల అధ్యక్షునిగా ఇమ్మిడి దశరథ గుప్తా, ఆత్మకూరు మండల అధ్యక్షునిగా కందడి అనంతరెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షునిగా కట్టేగొమ్ముల సాగర్ రెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... పార్టీ బలోపేతం లక్ష్యంగా నూతనంగా నియమితులైన మండల, పట్టణ కమిటీలు సమిష్టి భావంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాయకులు పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడంలో కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి, ఆలేరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అలాగే నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## రఘునాథపురం రామస్వామి గుట్ట వద్ద
# వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో అతి మహిమానితమైన రామస్వామి గుట్ట త్రేతాయుగంలో సీత అన్వేషణకై వెళుతూ ఈ కొండపై శ్రీరాముడు తన పాదం మోపి శివలింగం ప్రతిష్ఠించి పూజించి శ్రీరామలక్ష్మణులు ధనుర్ బాణములు చేతబట్టి ఏకశిలపై వెలిసిన పురాతన ఆలయం రామస్వామి గుట్ట వద్ద బుధవారం ఆరుద్ర నక్షత్రాన్ని పునస్కరించుకొని రామస్వామి గుట్ట గిరి ప్రదక్షణ మహోత్సవం అత్యంత వైభవంగా ఆలయ కమిటీ భక్తులు ఘనంగా ప్రారంభించడం జరిగింది, ముందుగా గ్రామ పురోహితులు శ్రీ శనిగల చంద్రశేఖర్ శర్మ శ్రీ పార్వతీ పరమేశ్వరలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు భక్తులతో గిరిప్రదక్షిణ మహోత్సవమును శివనామ స్మరణతో రామనామ స్మరణతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది . అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శించుకుని భక్తులు ప్రత్యేక అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామికి నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రామస్వామి గుట్ట ఆలయ ప్రాంగణం



అంతా భక్తి పరవశంతో శివనామ స్మరణతో రామనామ స్మరణతో భక్తులు తన్మయత్వం పొంది తరించారు తీర్థ ప్రసాదాలను స్వీకరించి ధన్యత పొందారు ఈ కార్యక్రమంలో రఘునాథపురం తో పాటు, కమటంగూడం, సాదువెల్లి, గౌరాయపల్లి ధర్మారెడ్డి గూడెం, చిన్న గౌరాయపల్లి, కాచారం గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నడకకు కొత్తజీవం.. తేలికగా తుంటి మార్పిడి



తుంటి నొప్పితో నడవలేని స్థితిలో ఉన్న రోగులకు మందులు పనిచేయని పరిస్థితిలో చివరి అవకాశం హిప్ రీప్లేస్‌మెంటే! అయితే ఒకప్పుడు హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అంటే చాలామంది భయపడేవారు. కారణం పెద్ద కోత, తీవ్రమైన నొప్పి, అధిక రక్తస్రావం, వారాల తరబడి దవాఖానలో గడపడం, నెలల తరబడి విశ్రాంతి. ఇవన్నీ రోగిని కంగారుపెట్టేవి. అంతేకాదు కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తేవి.కానీ, గత 10-15 సంవత్సరాల్లో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ (టీహెచ్‌ఆర్) పద్ధతి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. దీనివల్ల రోగి వేగవంతంగా కోలుకునే వెసులుబాటు ఏర్పడింది. అంతేకాకుండా, చిన్నకోత, తకువ నొప్పి, సుమారు 25-30 సంవత్సరాలపాటు మన్నికగా ఉండే ఇంప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంతో మోకాళ్లు, నడుము నొప్పులతో బాధపడుతూ జీవన నాణ్యత కోల్పోయినవేలాది మంది రోగులు మరోసారి చురుకైన జీవితాన్ని అందుకోగలుగుతున్నారు. అయితే హిప్ రీప్లేస్‌మెంట్‌లోవచ్చిన ఆధునిక పద్ధతులు, వాటి వల్ల కలిగే లాభాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.పాత పద్ధతుల్లో జరిపే తుంటి శస్త్రచికిత్సలో.. కండరాలను లోతుగా కోయాల్సి వచ్చేది. దీనివల్ల రక్తస్రావం అధికంగా ఉండేది. తీవ్రమైన నొప్పి బాధించేది. కానీ, ఇప్పుడు ముందువైపు నుంచి కండరాల మధ్యలోనే శస్త్రచికిత్స (అంటీరియర్ అప్రోచ్) చేయడం వల్ల కండరాలు ఎక్కువగా దెబ్బతినకుండా ఉంటాయి. రక్తస్రావం తక్కువే! అంతేకాకుండా నొప్పి కూడా తక్కువగానే ఉండటం వల్ల రోగులు త్వరగా కోలుకుంటారు. కొంతమంది రోగులు 1-2 వారాల్లోనే ఎలాంటి సపోర్ట్ లేకుండా నడవగలుగుతున్నారు.

### మినిమల్లి ఇన్వేసివ్ సర్జరీ (ఎంఐఎస్)

గతంలో అయితే 10-12 అంగుళాల కోతలు పెట్టాల్సి వచ్చేది. ఎంఐఎస్ పద్ధతి ద్వారా ఇప్పుడు కేవలం 3 నుంచి 5 అంగుళాల చిన్నపాటి కోతలతోనే సర్జరీ పూర్తి చేస్తున్నారు. ఫలితంగా రక్తస్రావం తగ్గి, గాయం త్వరగా మానిపోవడంతో పాటు దవాఖానలో గడపాల్సిన రోజులు కూడా తగ్గుతున్నాయి.

### ఈఆర్‌ఏఎస్ ప్రొటోకాల్స్

ఎన్ హాన్స్‌డ్ రికవరీ ఆఫ్టర్ సర్జరీ విధానంలో శస్త్రచికిత్సకు ముందే రోగికి అవగాహన కల్పించడం, ఎకువసేపు ఉపవాసం లేకుండా చూసుకోవడం, సర్జరీ తర్వాత త్వరగా నడక ప్రారంభించడం వంటి చర్యలు ఉంటాయి. గతంలో 4-5 రోజులు దవాఖానలో ఉండాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు చాలామంది రోగులు ఒకే రోజులో లేదా ఒక రాత్రిలోనే దవాఖాన నుంచి డిశ్చార్జ్ అవుతున్నారు. కొంతమంది రోగులకు శస్త్రచికిత్స చేసిన 4-8 గంటల్లోనే ఇంటికి పంపించే స్థాయికి వైద్యరంగం చేరుకుంది. దీనినే ఔట్‌పేషెంట్ హిప్ రీప్లేస్‌మెంట్ అని వ్యవహరిస్తున్నారు. శస్త్రచికిత్స సమయంలోనే ఎక్స్ రే లేదా ఫ్లోరోసోపీ ద్వారా కప్ పొజిషన్, కాలి పొడవు, జాయింట్ స్థిరత్వం సరిగ్గా ఉన్నాయా లేదా అనేది వైద్యులు చెక్ చేస్తున్నారు.కంప్యూటర్ **అసిస్టెడ్ సర్జరీ:** సెన్సర్లు, డిజిటల్ మానిటర్ల సహాయంతో ఇంప్లాంట్‌ను కచ్చితమైన కోణంలో అమర్చే విధానం అభివృద్ధి చెందింది. దీంతో జాయింట్ డిస్‌లొకేషన్ ప్రమాదం తగ్గుతున్నది. 3డీ **ప్రీ-ఆపరేటివ్ ప్లానింగ్:** రోగి తుంటికి సంబంధించిన సీటీ సాన్ లేదా ఎక్స్-రే ఆధారంగా 3డీ మాడల్ తయారు చేసి, ముందుగానే ఇంప్లాంట్ పరిమాణం, పొజిషన్ ప్లాన్ చేస్తున్నారు.

### రోబోటిక్ హిప్ రీప్లేస్‌మెంట్

రోబోటిక్ సర్జరీ అనేది ఇప్పుడు హిప్ రీప్లేస్‌మెంట్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నది. రోబో సహాయంతో ఇంప్లాంట్‌ను అత్యంత కచ్చితంగా అమర్చగలుగుతున్నారు. వైద్య, ఆరోగ్యరంగ అధ్యయనాల ప్రకారం, సాధారణ పద్ధతిలో 70-80 శాతం కచ్చితత్వం ఉంటే, రోబోటిక్ విధానంలో ఇది 95 శాతం కంటే ఎక్కువగా ఉంటున్నది.

**ఫిక్సేషన్:** టైటానియం పూతతో తయారైన ఇంప్లాంట్లలో ఎముక సహజంగా పెరిగి కలిసిపోతుంది. యువకులు, చురుకైన జీవితం గడిపేవారికి ఇవి ఎకువకాలం మన్నుతాయి.

**షార్ట్ స్టెమ్స్:** ఎముకను ఎకువగా కాపాడే ఈ పద్ధతి భవిష్యత్తులో అవసరమైతే రివిజన్ సర్జరీని సులభతరం చేస్తుంది.

**డ్యుయల్ మొబిలిటీ కప్స్:** కప్‌లో కప్ తరహా డిజైన్‌తో ఉండే ఈ ఇంప్లాంట్లు డిస్‌లొకేషన్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.

3డీ ప్రింటెడ్ కస్టమ్ ఇంప్లాంట్లు: 3డీ ప్రింటెడ్ కస్టమ్ ఇంప్లాంట్లు అంటే ఎముక నష్టం ఎకువగా ఉన్న రోగులకు లేదా ప్రత్యేక శరీర నిర్మాణం ఉన్నవారికి వ్యక్తిగతంగా సరిపోయే ఇంప్లాంట్లు తయారు చేస్తున్నారు.

### మన్నిక పెంచిన కొత్త బేరింగ్స్

హిప్ జాయింట్‌లో బాల్, సాకెట్ మధ్య రాపిడి తకువగా ఉండటం చాలా ముఖ్యం. ఆధునిక హైలీ క్రాస్ లింక్డ్ పాలిథిలీన్, విటమిన్ ఇ టెక్నాలజీ వల్ల ఇంప్లాంట్ల మన్నిక గణనీయంగా పెరిగింది. ఇప్పుడు 30 సంవత్సరాల పాటు పనిచేసే హిప్ ఇంప్లాంట్లు అందుబాటులో ఉన్నాయి.

### నొప్పి నియంత్రణలో విప్లవం

మల్టీమాడల్ అనల్జీసియా అంటే భారీ మోతాదులో నొప్పి మందులు కాకుండా, పలు రకాల మందులను కలిపి ఇవ్వడం. దీనివల్ల నొప్పి నియంత్రణ మెరుగుపడుతున్నది. మత్తు మందుల వినియోగం 50-80 శాతం వరకు తగ్గింది.

**పెంగ్ నర్వ్ బ్లాక్:** అల్ట్రాసౌండ్ సహాయంతో ఇచ్చే ప్రత్యేక నర్వ్ బ్లాక్ వల్ల కాళ్ల బలం తగ్గకుండా నొప్పి నియంత్రణ సాధ్యమవుతున్నది. దీంతో శస్త్రచికిత్స జరిగిన కొన్ని గంటల్లోనే రోగి నడవగలుగుతున్నాడు.

**ట్రానెక్సామిక్ యాసిడ్ (టీఎక్‌ఏ):** రక్తస్రావాన్ని తగ్గించే ఈ ఔషధం వల్ల రక్త మార్పిడి అవసరం 20 శాతం నుంచి 1 శాతం కంటే కూడా తకువకు పడిపోయింది.

ప్రీహ్యాబ్, డిజిటల్ ఫిజియోథెరపీ: సర్జరీకి ముందే వ్యాయామాలు చేయించడం, మొబైల్ యాప్స్, వేరబుల్ సెన్సర్ల ద్వారా ఇంటి నుంచే ఫిజియోథెరపీ మార్గదర్శకాలు ఇవ్వడం ఇప్పుడు సర్వసాధారణమైంది.

**పాటించాల్సిన జాగ్రత్తలు**

హిప్ రీప్లేస్‌మెంట్ తర్వాత మొదటి 6-12 వారాలు అత్యంత కీలకం. ఈ సమయంలో పలు జాగ్రత్తలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

**వాటిలో ముఖ్యమైనవి..**

- సర్జరీ జరిగిన రోజే వైద్యుల సూచనలతో నడక ప్రారంభించాలి.
- ప్రతిరోజూ ఫిజియోథెరపీ వ్యాయామాలు చేయాలి.
- నిద్రపోయేటప్పుడు కాళ్ల మధ్య దిండు పెట్టుకోవాలి.
- ఎత్తయిన కుర్చీలు, రైజ్డ్ టాయిలెట్ సీట్లు ఉపయోగించాలి.
- రక్తగడ్డలు ఏర్పడకుండా వైద్యులు ఇచ్చిన మందులు క్రమం తప్పకుండా వాడాలి.
- జ్వరం, కాలి నొప్పి, గాయం నుంచి నీరు కారడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**చేయకూడనివి**

ఆపరేషన్ చేసిన కాలుపై ఒకసారిగా బరువు మోపకూడదు.
నేలపై ఉన్న వస్తువులు వంగి తీసుకోకూడదు.
కాళ్లు ఒకదానిపై ఒకటి వేసుకుని కూర్చోకూడదు.
ఎత్తు తక్కువగా ఉండే సోఫాలు, కుర్చీలు ఉపయోగించకూడదు.
వైద్యుల అనుమతి లేకుండా వాహనం నడపకూడదు.
పరుగు, జంపింగ్, హై ఇంపాక్ట్ క్రీడలు ఆడకూడదు.
బరువు పెరగకుండా జాగ్రత్త పడాలి.
మూడు నెలల తర్వాత చాలామంది రోగులు సాధారణ జీవితానికి చేరుకుంటారు. సైక్లింగ్, ఈత, గోల్ఫ్, హైకింగ్, తేలికపాటి వ్యాయామాలు చేయవచ్చు. అయితే తుంటిపై అధిక ఒత్తిడి పడే యోగా భంగిమలకు, అలసట, వేగంతో కూడుకున్న క్రీడలకు దూరంగా ఉండటం మంచిది.

-మహేశ్వర్‌రావు బండారి
- డాక్టర్ ప్రవీణ్ మెరెడ్డి
ఆర్థోపెడిక్ సర్జన్, తుంటి మార్పిడి నిపుణులు
స్టార్ హాస్పిటల్, హైదరాబాద్

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లు పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తీవ్ర ఎండల నేపథ్యంలో రాజపేట మండలం నమిల గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు, రైతులకు మజ్జిగ ప్యాకెట్లు సర్పంచ్ పులి రాజు, జెట్ట సిద్దులు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కూలీలు కృతజ్ఞతలు చెప్పారు.

## యాదగిరిగుట్ట వేద పాఠశాల భూమి పూజకు మంత్రి వెంకట్‌రెడ్డికి ఆహ్వానం...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 23న నిర్వహించనున్న వేద పాఠశాల భూమి పూజ, దేవస్థాన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆలయ ఈవో భవాని శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులతో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు రాజన్‌బాబు, సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి : కే.జాని రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల పిల్లలకు అందించే ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కే.జాని రెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఆయన ప్రోత్సాహకాలు అందజేశారు. పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన ఉద్యోగుల, కార్మికుల పిల్లలకు మరియు ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం లో 400 మరియు 900 మార్కులకు పైగా మార్కులు సాధించిన పిల్లలకు శాలువా మరియు మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీ కృష్ణ , గ్యారేజీ ఇన్-చార్జ్ హనుమా నాయక్, కార్యక్రమాన్ని నిర్వహించిన టీజీఎస్ ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు డిపో ఉద్యోగులు అత్యధిక మార్కులు సాధించిన పిల్లలు పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 1000/990 మార్కులు సాధించిన ఎం.వర్ష, 1000/985 మార్కులు సాధించిన, బి. భాను తేజ, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470/464 మార్కులు సాధించిన జి.శశాంక్ రెడ్డి, 470/461 మార్కులు సాధించిన డొంకేన నందిని మరియు పదవ తరగతిలో 600/582 మార్కులు సాధించిన ఆర్.సాహితి, 600/570 మార్కులు సాధించిన యంపల్ల రితిక లను మరియు అత్యధిక మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలను అతిథులు సన్మానించి అభినందించారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.